క్లుప్తంగా

నూతన పంచాంగం ఆవిష్కరణ



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న పురోహితులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కప్పగంతుల నాగరాజు, శర్మ సంఘం రాష్ట్ర నాయకులు చందుపట్ల విశ్వేశ్వరరావు, ఆకవర రమేష్, పట్టణ పురోహితులు మణిశర్మ, కోటేశ్వర శర్మ,సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్, మణికంఠ శర్మ, రామకృష్ణ, వినయ్, వంశీ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న మాయ దశరథ

భువనగిరిటౌన్ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రతినిధులు మాటూరి అశోక్ డి ఎల్ ఎన్ గౌడ్ కొత్త బాల్‌రాజ్, ఏశాల అశోక్, మెరుగు మధు, కొత్త నరసింహస్వామి, దేవర కొండ నరసింహ చారి, రత్నపురం బలరాం, బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాల రాజ్, కుర శివ, రత్నపురం శ్రీశైలం, మచ్చ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ ఏలేందర్

అడ్డగూడూరు : మండల పరిధిలోని అజీంపేట గ్రామంలో ఆదివారం ఇటికాల సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీటీసీ ఏలేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బీబీనగర్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భువనగిరిలో గల పారిజాత మల్టీ స్పెషాలటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు సుర కంటి హరిప్రసాద్‌రెడ్డి, బండి మధు, తూపెళ్లి ప్రశాంత్‌రెడ్డి, బాను, నవీన్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో జీవన శ్రీ జనరిక్ ఫార్మసీ, లక్ష్మి ల్యాబ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య జ్ఞాపకార్థం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పిట్టల సుధాకర్, పసుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు క్లోం రాఘవరెడ్డి, గౌరవ అధ్యక్షుడు సదానంద గౌడ్ సమక్షంలో జరిగిన సమావేశంలో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొడిసె భూషణం, ఉపాధ్యక్షులుగా లింగాల మల్లేశ్, కాగు ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా పెరుమాండ్ల దానయ్య, సహాయకార్యదర్శిగా కుతాటి ఎల్లయ్య, కోశాధికారిగా అందెల శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా బందారపు దర్శన్, పన్నీరు అంజయ్య, బంగారి శంకరయ్య, సభ్యులుగా తొట్ల నర్సింహ, అందెల పరమేశ్, లింగాల భిక్షపతి, పుట్ట స్వామి, దోసపాటి బాలకృష్ణ, గంగదేవి నాగరాజు, గొడిసె శివకృష్ణ, బండిగారి శేఖర్, నర్సింహ ఎన్నికయ్యారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో పెయింటిగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గిరి బోయిన శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా బోగారం పాండు, పానుగంటి నరేందర్, కొల్లూరి ప్రభాకర్, వడ్డెబోయిన కృష్ణ, గిరిబోయిన సుదర్శన్, కోశాధికారిగా పల్లె శ్రీను, కార్యవర్గ సభ్యులుగా ఎండి జహంగీర్, పానుగంటి మల్లేష్, కొల్లూరి సంజీవ, పాండు, జోజప్ప, రాజయ్య, అచ్చాలు, గణేష్ ఎన్నికయ్యారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలోని కాశవారి గూడెంలోని మసీద్‌లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ కవితాలక్ష్మీనరిసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండగోని రామచంద్రు, మసీద్ మొల్సాబ్ అబ్దుల్ గఫర్, మహమ్మద్ అలీ, గోరేమియా, దాదేసాబ్, సయ్యద్ ,యాంద్ మౌలానా గుంశవలి, అవిలిమల్లు, వెంకట్, శ్రీనివాస్ రెడ్డి, స్వామిరాయుడు , యాకయ్య, వెంకటనర్సు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా డివైడర్



సిరిపురం చౌరస్తాలో ప్రమాదకరంగా ఉన్న డివైడర్

- ఏర్పాటు చేయని సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు
- నిత్యం ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు

రామన్నపేట : పట్టణంలోని సిరిపురం చౌరస్తా సమీపంలో గల డివైడర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలకేంద్రంలో రూ. 8.50 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. 35/6కి.మీ(సిరిపురం చౌరస్తా) నుంచి 37 కి.మీ(అంబేద్కర్ భవన్) వరకు రోడ్డును ఇరువైపులా విస్తరించారు. ఇందులో భాగంగా రోడ్డు మధ్యలో 2మీటర్ల వెడల్పు, 3ఫీట్ల ఎత్తుతో రాతితో డివైడర్‌ను నిర్మిస్తున్నారు. అయితే సిరిపురం చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు డివైడర్ నిర్మాణం పూర్తయింది. డివైడర్‌కు కొద్దిదూరం ముందు నుంచే రోడ్డును విస్తరించడంతో భువనగిరి నుంచి చిట్యాలకు వెళ్లే వాహనదారులకు దగ్గరకు వచ్చే వరకు డివైడర్ కన్పించడం లేదు. దీంతో నిత్యం ఏదో ఒక వాహనం రాతితో నిర్మించిన డివైడర్‌ను ఢీకొడుతున్నాయి.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



“ డివైడర్ వద్ద ఇటీవల రెండు ప్రమాదాలు జరిగాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణనష్టం జరుగక ముందే డివైడర్ వద్ద స్పీడ్ బ్రేకర్లతోపాటు రిప్లెక్టింగ్ స్టడ్స్‌ను, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

–కందుల హన్మంత్, రామన్నపేట

ఐదుగురికి గాయాలు..

సిరిపురం చౌరస్తా వద్ద ప్రారంభమవుతున్న డివైడర్ వద్ద ఇటీవల జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. మార్చి 25న ద్విచకవాహనం డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. మార్చి 29న ఓ కారు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఓ మహిళకు, కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికీ గాయాలయ్యాయి. రాత్రి సమయాల్లో ఈ ప్రమాదాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. డివైడర్ వద్ద రెడ్‌కలర్ వేయించి, మట్టితో నింపిన రెండు డ్రమ్ములను ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డివైడర్‌కు కొద్దిదూరంలో రెండు చోట్ల థర్మాప్లాస్టిక్ పేయింటింగ్‌తో కూడిన స్పీడ్ బ్రేకర్లతోపాటు రిప్లెక్టింగ్ స్టడ్స్‌ను, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



పార్టీలో చేరినవారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ చేరికలు, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మైనార్టీ నాయకులతో పాటు మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు శ్యామ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, పెంటయ్య, బాలకృష్ణగౌడ్, బస్వయ్య, అక్బర్, దస్తగిరి, ఆస్గర్ ఆలీ, మోయిన్, ఉప్పలయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బోయిని రాంమల్లు, బోయిని మహేష్‌లు ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన వారిక పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి సీటును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎ.రాంరెడ్డి, మాజీ ఎంపీపీలు డి.కృష్ణారెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వెల్లంకి సోమనర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, కుమార్, సత్యనారాయణ, నర్సింహ, కిష్టయ్య, నాగరాజు, రామ్మూర్తి, సత్తయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారికి చక్రతీర్థ స్నానం, నిత్య పూజలను ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, జెడ్పీ చైర్మన్ , సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, భిక్షమయ్యగౌడ్, తీన్మార్ మల్లన్న నిర్వాహకులు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, మచ్చ బల్‌రామ్ గౌడ్, మల్లాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటి చైర్మెన్ రాగుల బల్‌రామ్, ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు,గొడుగు చంద్రమౌళి, రంగా రామాగౌడ్,బెలిది రామచంద్రయ్య గుప్త, గుల్లని మహేష్, బుడిద రమేష్, రంగా శ్రీనివాస్ గౌడ్, భూపతి శ్రీనివాసరావు, తిరుమణి బిక్షపతి గౌడ్, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

రాజాపేట : ఈ నెల11న భువనగిరిలో నిర్వహించనున్న బీజేపీ పార్లమెంటు కార్యకర్తల సమావేశాన్ని విజయవతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నాయకులు బూర్గు శేఖర్‌రెడ్డి, వట్టెం శ్రీకాంత్, సాధనబోయిన శంకర్, లక్ష్మణ్, జెన్న సిద్దులు, బీరయ్య, సురేష్ పాల్గొన్నారు.

రూ. 500 బోనస్ ఇవ్వాలి

మోటకొండూర్: రైతులు పండించిన ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని మాజీ సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఇక్కుర్తి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పలువురు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగులయ్య, మహేష్, పాండు, రాఘవరెడ్డి, సాయమ్మ, మల్లేష్ పాల్గొన్నారు.

వైభవంగా సంకెళ్ల మైసమ్మ జాతర



పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని శ్రీ సంకెళ్ల మైసమ్మ బోనాల జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున వీరభోనం అనంతరం మహిళలు సామూహికంగా బోనాలను ఎత్తుకుని డప్పువాయిద్యాల మధ్య ప్రదర్శన వెళ్లి అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. మధ్యాహ్నం అనంతరం అమ్మవారి ఒడిబియ్యం కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, ఎంపీటీసీ ఎం. యాదగిరి, పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు దొడ్డి అలివేలు, బండి కృష్ణగౌడ్, నోముల మాధవరెడ్డి, ఉడుతల సాయిరాం, గరిసె జంగయ్య, ఉండాటి మల్లేశ్, చింతల రామకృష్ణ, పానుగంటి లింగస్వామి, టింగిల్‌కార్ వెంకటేశం, యాదయ్య, మేకల విజయేందర్‌రెడ్డి, బద్దం జయ రాజేశ్వర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో నిర్వహించిన శ్రీ సంకెళ్ల మైసమ్మ బోనాల జాతర సందర్భంగా ఆదివారం రాత్రి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, సాయిరాం, బద్దం నర్సింహా, పానుగంటి లింగస్వామి, చింతల శ్రీశైలం, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భువనగిరి : బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ పాపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శివకుమార్, అశోక్‌గౌడ్, చందా మహేందర్‌గుప్తా, ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, వినోద్, సురేష్‌గౌడ్, మణికంఠ గౌడ్, వంశీ, మాణిక్యంరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో..

పార్టీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ మోర్చా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్ మాట్లాడుతూ బూర నర్సయ్యగౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతికార్యకర్త క్షేత్ర స్థాయిలో కృషి చేయాలన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బుగ్గ దేవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వేముల నరేష్, జిల్లా కార్యదర్శులు స్వామి, రవికుమార్, నాగరాజు, వెంకటేష్, రమేష్, రాము, సాగర్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

చౌటుప్పల్ : బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఆదివారం నూతన బూత్ కమిటీని మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. 26వ బూత్ అధ్యక్షుడిగా బాతరాజు ప్రవీణ్, 27వ బూత్ అధ్యక్షుడి ఇటికాల దామోదర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు దూడల భిక్షంగౌడ్, బత్తుల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, శ్రీధర్‌బాబు, కడారి అయిలయ్య రంగయ్య, అంజిరెడ్డి, ప్రభాకర్, వెంకటేశం, చెర్కు శివ, సత్యనారాయణ, బుచ్చయ్య, మహేందర్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీజేపీ భువనగిరి ఎంపీగా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు తుమ్మల మురళీధర్‌రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రారెడ్డి, నాయకులు బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, బబ్బూరి శివ, మద్దెల బాలనర్సయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అసమర్థతతోనే పంటలు ఎండిపోయాయి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి

గుండాల : కాంగ్రెస్ అసమర్థతతోనే సాగు నీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో గోదావరి జలాలతో సాగు నీరు అందించి చెరువులు, కుంటలు నింపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గుండాల మండలం ఎడారి ప్రాంతంగా మారే ప్రమాదం ఉందన్నారు. ధాన్యానికి ఇస్తామన్న బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్పు వస్తుందంటే నమ్మి మోసపోయి కాంగ్రెస్‌కు ఓటు వేశామని ప్రజలు వాపోతున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, ఎంపీటీసీ సుశీల, మండల అధ్యక్షులు ఎండీ.ఖలీల్, రామకృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, ఉప్పలయ్య, సుధాకర్, రంగారెడ్డి, కిష్టయ్య, భిక్షం, యాదయ్య, రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కొత్తపల్లి చంద్రశేఖర్

భువనగిరి : బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కొత్తపల్లి చంద్రశేఖర్‌ను నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఈ సందర్భగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మండల ఉపాధ్యక్షుడిగా శ్రీధర్

రాజాపేట : బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా రేణికుంట గ్రామానికి చెందిన పబ్బోజు శ్రీధర్‌ను నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, చల్మలపల్లి లక్ష్మణ్, బూర్గు శేఖర్‌రెడ్డి, రాజు, చింతల కిష్టయ్య, చిగుళ్ల బీరయ్య, శ్రీహరి, సత్యనారాయణ, శంకర్, ఉపేందర్, కృష్ణ పాల్గొన్నారు.

వరి పొలం దగ్ధం



దగ్ధమైన వరి పొలం

అడ్డగూడూరు : మండలంలోని కంచనపల్లి గ్రామంలో ఆదివారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు చెలరేగడంతో ఓ కౌలు రైతుకు చెందిన వరి పంట దగ్ధమైంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నిమ్మల గణేష్ అదే గ్రామానికి చెందిన తరాల ఉప్పలయ్య వద్ద 2 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఆదివారం పొలం వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు చెలరేగి పక్కనే గల వరి పంటకు నిప్పంటుకుని సుమారు 15 గుంటల వరి పొలం పూర్తిగా దగ్ధమైంది. చేతికొచ్చిన పంట కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు . నష్టపరిహారం ఆదుకోవాలని విద్యుత్ అధికారులను వేడుకున్నాడు.

వాహనాల తనిఖీ

భువనగిరి క్రైమ్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో ఎస్ఐ దొమ్మేటి నాగరాజు , పోలీసులు పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీగా సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు ఆదివారం మండల కేంద్రంతో పాటు పారుపల్లి, పల్లెపహడ్, కప్రాయపల్లి, టి.రేపాక, ఉప్పలపహడ్ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, భిక్షం, యూసుఫ్, జానయ్య, నర్సిరెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మైలార్‌గూడెం గ్రామంలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మంగ నరసింహులు, బబ్బూరి పోశెట్టి, భాస్కర్‌రెడ్డి, నల్ల మల్లయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాసుల నరేష్, చెన్న రాజేష్, నర్సింహులు, కృష్ణ, నాగరాజు, రవి, భిక్షపతి, శంకర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహ, గంగదేవి భిక్షపతి, శివయ్య, రామాంజనేయ, యాదయ్య, జయమ్మ, జంగయ్య, శంకరయ్య, గోపాల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లిలో ఆదివారం సీపీఎం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ప్రసాదం విష్ణు, మహేశ్, మంచాల మధు, భిక్షపతి, మల్లేశ్, నర్సింహ, చంద్రయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సీపీఎం పార్టీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, ర్యాకల శ్రీశైలం, ఎల్లయ్య, ఖన్నమ్మ,భారతమ్మ, సీతారం, సత్నారి, రమేష్, బాలకృష్ణ, యాదయ్య, సమంత పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన 2009–10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబోధన చేసిన ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, నర్సింహారెడ్డి, గౌడ్ మియా, జహంగీర్ ఆలీ, భిక్షమయ్య, నర్సింగ్ రావు, రవీందర్, రాజు, రవి,రవీందర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

రామన్నపేట : ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులు తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వివేకానంద విద్యాసంస్థల కరస్పాంటెండెంట్ తిరుగుడు మమతామల్లికార్జున్ అన్నారు. శనివారం రాత్రి జరిగిన వివేకానంద డిజైన్‌మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, అస్మా, స్వామి, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, ముత్యాలు, లింగస్వామి, సునీత, పావని, సుధారాణి, అనిత, రజిత, సాహితీ, హరిత, మమత, అశ్విని, విజయ, పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన నేత కార్మికుడు సామల దత్తాత్రేయ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగ జ్ఞానేందర్, రాజు పాల్గొన్నారు.

సీసీరోడ్డు ఏర్పాటు

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలోని బొడ్రాయి చుట్టూ ఆదివారం గ్రామానికి చెందిన రావి కొండల్ రెడ్డి బ్రదర్స్ తండ్రి రంగారెడ్డి జ్ఞాపకార్థం సీసీరోడ్డు వేయించారు. ఈ కార్యక్రమంలో బూర్గు రమేష్, పాండవుల బస్వయ్య గౌడ్, ఎర్రగుంట సునీల్, అంజిరెడ్డి, ఐలయ్య, మోహన్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన బైరు వెంకటేశ్‌గౌడ్, చైతన్య దంపతులు రూ.50 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో వాకిటి జంగారెడ్డి, వాకిటి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్‌కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నోముల శోభ శ్రీనివాస్‌రెడ్డి, అక్బర్, ఉపాధ్యక్షుడు అజ్గర్, ఇబ్రహీం, జానీ, రహీం, చాంద్‌పాషా, సమద్, సుమన్, లింగాల మధు, మల్లేశ్, కొయ్యడ బాలరాజు, బాలరాజు, ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

భువనగిరిటౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురుపంగ గణేష్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారుల ఫోరమ్ పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంటి శంకర్, రమేష్, లింగయ్య కదిరేణి స్వామి మల్లం వెంకన్న తదితరులు పాల్గొన్నారు


పార్టీలు మారే వారిని ఓడించాలి

భువనగిరి రూరల్ : ఊసరవెల్లిలా పార్టీలు మార్చే రాజకీయ నాయకులను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని నమాత్ పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దయ్యాల నర్సింహ, ఎల్లంల వెంకటేశం,జు జిట్టా అంజిరెడ్డి, దానయ్య , అయిత రాజు కిష్టయ్య, ఎల్లంల అయిలయ్య పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

భువనగిరి : పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలల్లో చదివుకుని ఎంబీబీఎస్ చేస్తున్న విద్యార్థులు శిరీష, ప్రవీణ్, జాహ్నవి,అఖిల, పూజలను కరస్పాటెండెంట్ తోటకూరి యాదయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంకర్, డాక్టర్ పారిజాత, ప్రముఖ రచయిత డాక్టర్ పోరెడ్డి రంగయ్య పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో కొలువైన శ్రీ పార్వతీ సమేత శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పండిళ్ల విద్యాసాగరశర్మ, సంపత్‌శర్మ, దేవ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వనం సత్తయ్య, లింగయ్య, స్వామి, ఠాకూర్ బలరాంసింగ్, సతీష్, గంజి రంగయ్య, జంగయ్య పాల్గొన్నారు.